వర్షానికి కొట్టుకుపోయిన పాలేరు వాగుపై చెక్‌డ్యాం కట్ట

తమ పొలాల్లో ఇసుక మేటలు కట్టిన్నట్లు చూపిస్తున్న రైతులు

పాలేరు వాగుపై తెగిన చెక్‌డ్యాం కట్ట

అధికారులపై రైతుల ఆగ్రహం

దంతాలపల్లి, మే 23: రైతులకు సాగు నీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పాలేరు వాగుపై చెక్‌డ్యాంలు నిర్మించింది. గతేడాది అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షానికి మండలంలోని వేములపల్లి, రేపోణి గ్రామాల మధ్య నిర్మించిన చెక్ డ్యాం కట్ట కొట్టుకుపోయింది. అప్పటి నుంచి మరమ్మతులు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కట్ట కొట్టుకుపోయిన నాటి నుంచి చెక్‌డ్యాంలో నీరు నిల్వ ఉండకపోవడంతో సాగుకు ఇబ్బందులు పడుతున్నామని, తిరిగి వర్షాకాలం సాగు దగ్గర పడుతున్నా నేటి వరకు అధికారులు ఇటు వైపు రాలేదన్నారు. ఇటీవల కలెక్టర్, జిల్లా అధికారుల దృష్టికి విషయాన్ని రైతులు తీసుకెళ్లగా గురువారం ఐబీ శాఖ డీఈ వినయ్, ఏఈ మౌనిక చెక్‌డ్యాంను పరిశీలించేందుకు వచ్చారు. వారిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చెక్‌డ్యాం కట్టకు మరమ్మతు చేసి నీరు వృథాగా పోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు భారతమ్మ, వెంకన్న, కృష్ణయ్య, వీరసోములుకు చెందిన పొలాలు పూర్తిగా కొట్టుకుపోయాయని, ఇసుక మేట వేయడంతో భూమి సాగుకు పనికిరాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోని, వెంటనే తెగిపోయిన చెక్‌డ్యాం కట్టకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కృష్ణయ్య, సంజీవరెడ్డి, వెంకన్న, రమేశ్, ఉప్పలయ్య, భారతమ్మ, వీరసోములు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన

నర్సింహులపేట, మే 23: ఈ నెల 27న గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి, ఎన్నికల సెక్టర్ అధికారి రామకృష్ణ గురువారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని 22 గ్రామాల్లో 1,177 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, వారు ఓటు వినియోగించుకునేందుకు 165, 166 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరుగుతుందన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ సైదులు ఉన్నారు.

దంతాలపల్లిలో పరిశీలన..

దంతాలపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రాన్ని గురువారం సెక్టార్ అధికారి రామకృష్ణ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో వెలుతురు, తాగునీరు, నీడ ఉండేలా చూడాలన్నారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ వినయ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి రామకృష్ణ

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందుబ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బుర్రి మహేష్** S/o : కొరయ్య, **వయస్సు** : 33సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : బొల్లెపల్లి గ్రామం, గూడూర్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా కైయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి:1:గ్రామపంచాయితీ మొగిలిచెర్ల, మండల పరిషత్తు కురవి జిల్లా జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్-రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరధిలో గల మొగిలిచెర్ల రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 244/B/2/2/2 మింజమలే, ప్లాట్ నెం.21, **డాక్యుమెంట్ నెం. 6539/2023**, లోని ఖాళీ స్థల విస్తీర్ణము : 245.21 చ॥గ॥ సమము 205.10 చ॥మీ॥ సదరు స్థలములో ఎటువంటి కట్టడములు లేనటువంటి స్థిరాస్తినకు హద్దులు:**తూర్పు** : 66 ఫీట్ల వైడ్ ప్రపోజుడ్ రోడ్, **పడమర** : 77 ఫీట్ల SRSP కెనాల్ రోడ్, **ఉత్తరము** : ప్లాట్ నెం.20, **దక్షిణము** : ప్లాట్ నెం.22

షెడ్యూలు ఆస్తి:2: గ్రామపంచాయితీ మొగిలిచెర్ల, మండల పరిషత్తు కురవి జిల్లా జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్-రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరధిలో గల మొగిలిచెర్ల రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 244/B/2/2/2 మింజమలే, ప్లాట్ నెం.20, **డాక్యుమెంట్ నెం. 6540/2023**, లోని ఖాళీ స్థల విస్తీర్ణము : 266.71 చ॥గ॥ సమము 223.68 చ॥మీ॥ సదరు స్థలములో ఎటువంటి కట్టడములు లేనటువంటి స్థిరాస్తినకు హద్దులు:**తూర్పు** : 66 ఫీట్ల వైడ్ ప్రపోజుడ్ రోడ్, **పడమర** : 77 ఫీట్ల SRSP కెనాల్ రోడ్, **ఉత్తరము** : ప్లాట్ నెం.19, **దక్షిణము** : ప్లాట్ నెం.21.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పనుల్లో అవకతవకలను అరికట్టాలి

దంతాలపల్లి, మే 23: ఉపాధి హామీ లో పనుల్లో జరుగుతున్న అవకతవకలను వెంటనే అరికట్టి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు చర్యలు చేపడుతోందని, ఉపాధి రక్షణకు వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. పని ప్రదేశాల్లో కనీస సౌకార్యలు అందుబాటులో ఉంచాలన్నారు. వీరభద్రాచారి, మమత, మంగమ్మ, శారద, నాగరత్నం, లక్ష్మి పాల్గొన్నారు.

నేడు పాలిసెట్..

మహబూబాబాద్ రూరల్, మే 23: పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం ఈ నెల 24న పట్టణంలోని ఆరు కేంద్రాల్లో పాలిసెట్ నిర్వహించనున్నట్లు వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722

శుభవార్త

★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

HOUSE FOR SALE

★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర॥ 9490421153, 9652979107
KMM_11663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

ఇనుగుర్తి, మే 23 : వరంగల్- ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల పక్షాన పోరాడుతాడని, ప్రభుత్వం చేసే మోసాలను నిలదీసి అడిగే దమ్ము కేవలం రాకేశ్‌రెడ్డికే ఉందన్నారు. బ్యాలెట్ పేపర్‌లోని సీరియల్ నంబర్-3 వద్ద తొలి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పార్టీ గ్రామ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, మద్దెల సుధాకర్, చిర్రగోని యాకమూర్తి, వీరునాయక్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్, నాగన్న, రాజాలు, యూత్ నాయకులు మధు, భాస్కర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

కేసముద్రం: ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేశ్, ఊకంటి యాకూబ్‌రెడ్డి, మోడెం రవీందర్‌గౌడ్, జాటోత్ హరీశ్‌నాయక్, కముటం శ్రీనివాస్, గొల్లపల్లి వీరస్వామి, సట్ల వెంకన్న, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, మిట్టగడుపుల మహేందర్, నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇనుగుర్తి: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

రాకేశ్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

గూడూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, నియోజవర్గ ఇన్‌చార్జి జాన్సన్ కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో బూత్ ఇన్‌చార్జులు, ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలంటే విద్యావంతుడు, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో పట్టభద్రులు గెలిపించాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, సురేందర్, పిన్నింటి సుధాకర్‌రావు, రామన్న, కతార్‌సింగ్, ఆహ్మద్, రవీందర్, సురేశ్, రవి, స్టాలిన్ పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తేనే మేలు

పెద్దవంగర: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తేనే అన్ని విధాలా మేలు జరుగుతుందని పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురువారం చిట్యాల గ్రామంలో నాయకులతో కలిసి వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. విద్యావంతులంతా రాకేశ్‌రెడ్డికి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మహేశ్, ప్రవీణ్, యాకయ్య, రవి, వెంకటేశ్, నరేశ్, శాంతన్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పట్టభద్రుల కోసం పోరాడే గొంతుక రాకేశ్‌రెడ్డి

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

కొత్తగూడ: యువతను పట్టించుకోని కాంగ్రెస్‌ను ఓడించాలని, పట్టభద్రుల కోసం పోరాడే గొంతుక ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గురువారం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పబ్బం గడపుతోందన్నారు. ప్రచారంలో ములుగు నియోజకవర్గ నాయకులు భూక్యా జంపయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, జిల్లా నాయకుడు సమ్మయ్య, మండల అధికార ప్రతినిధి బా నోత్ నెహ్రూనాయక్, సాధి రెడ్డిపల్లి ఎంపీటీసీ ననుభూతల స్వప్నా లింగన్న, తిరుపతి, ఈసం నరేశ్ పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని పట్టభద్రులను కోరుతున్న ఎమ్మెల్యే కోవాలక్ష్మి

ధైర్యంగా ఉండండి.. బీఆర్ఎస్ అండగా ఉంటుంది

గంగారం: మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన సువర్ణపాక సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం దశదిన కర్మలు నిర్వహించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. సమ్మక్క చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం పట్టభద్రులతో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య, మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, వజ్జ సారంగపాణి, దుర్గం సమ్మ య్య, సోషల్ మీడియా వారియర్స్ జనగం రవి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

మహబూబాబాద్, మే 23 : అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. గురువారం ఐడీవోసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పాఠశాలల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడా రు. జిల్లాలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు స్కూల్స్ ఓపెనింగ్‌కు ముందే పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, డీఈ, ఏఈఈలు ఓనర్‌షిప్‌గా పనులు పూర్తి చేయించి, గూగుల్ స్ప్రెడ్ షీట్ తయారు చేసి రోజువారీ పనుల పనితీరును పరిశీలించాలన్నారు. జిల్లాలో మొత్తం 438 పాఠశాలలకు 432 గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా వాటిలో రెండు రోజుల్లో గ్రౌం డింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఈ పనులపై ముఖ్యంగా హెచ్ఎంలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమీక్షలో జడ్పీ సీఈవో నర్మద, డీఈవో రామారావు, ఎంపీడీవోలు, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

'పది సప్లిమెంటలీ'కి ఏర్పాట్లు చేయాలి

వచ్చే నెల 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా జరిగేలా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని చాంబర్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సమీక్షించి మాట్లాడారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 591 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి వాటికి చీఫ్ సూపరింటెండెంట్‌లను నియమించామని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందనారు. సమావేశంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఈవో రామారావు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేశ్, డీఎంహెచ్‌వో కళావతిబాయి, మహబూబాబాద్, తొర్రూరు కమిషనర్లు నోముల రవీందర్‌యాదవ్, నరేశ్, ఆర్టీసీ డీఎం శివప్రసాద్, కలెక్టరేట్ పరీక్షల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'బేటి బచావో-బేటి పడావో'పై అవగాహన

కురవి, మే 23: మండల కేంద్రంలోని గాయత్రి మండల సమైక్య సమావేశంలో గురువారం ఏపీఎం సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటి బచావో-బేటి పడావో'పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ మహేశ్వరి మాట్లాడారు. మహిళా పథకాలు, ఆడపిల్లల ప్రాధాన్యత, సుకన్య సమృద్ధి యోజన, సఖీ, చైల్డ్‌లైన్ సేవల గురించి వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ ఆడపిల్లలపై తల్లిదండ్రులు ప్రేమ చూపించి చదువుల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, హెల్ప్‌లైన్ నంబర్స్ 1098, 181, 100,14567 గురించి తెలిపారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మామిడాల అలైఖ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి తరపున ఎమ్మెల్యే ప్రచారం

తొర్రూరు, మే 23: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్ గెలుపు కోసం గురువారం మండల కేంద్రంలోని రామ ఉపేందర్ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. సమావేశంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యనాయక్, రాపాక సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయంపై ఆందోళన

గూడూరు, మే 23: అధిక ధరలకు మద్యం విక్రయంపై గురువారం మద్యం ప్రియులు ఆందోళన చేశారు. తమకు కావాల్సిన బ్రాండ్లు మద్యం షాపు ల్లో లభించడంలేదని, రెగ్యూలర్‌గా వాడే మద్యాన్ని బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారని గురువారం గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ భిక్షపతికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైన్‌షాపుల్లో స్టాక్ లేకపోకవడంతో తగిన సరుకు కస్టమర్లకు దుకాణాదారులు ఇవ్వడం లేదని సీఐకి తెలిపినట్లు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో వెంటనే మద్యం ప్రియులు స్థానిక గణేశ్ వైన్స్ వద్దకు వెళ్లి మద్యం స్టాక్‌ను గమనించగా స్టాక్ ఎక్కువ మొత్తంలో ఉండడాన్ని గమనించామని, అక్కడే షాపుల నిర్వాహకులను నిలదీశామని తెలిపారు. అనంతరం వారు ఆందోళన చేశారు. స్టాక్ ఉన్నా కూడా మద్యాన్ని షాపుల్లో అమ్మకుండా బెల్ట్‌షాపులకు అధిక ధరలకు అమ్ముతున్నారని, బెల్ట్ షాపుల్లో తాము అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం ధరలను ఎమ్మార్పీకే విక్రయించాలని, అన్ని బ్రాండ్‌లు వైన్‌షాపుల్లో ఉండాలని, లేక పోతే రెండు రోజుల తర్వాత ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని మద్యం ప్రియులు హెచ్చరించారు.

వైన్‌షాపు నిర్వాహకులను నిలదీస్తున్న మద్యం ప్రియులు

చికిత్స పొందుతూ యువకుడి మృతి

దంతాలపల్లి, మే 23: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై కరుణాకర్ కథనం ప్రకారం.. బొడ్లాడ గ్రామానికి చెందిన కట్ల వంశీ (22)కి పుట్టిన నాటి నుంచి అరోగ్య పరిస్థితి సరిగాలేక పోవడంతో మానసికంగా కృంగిపోయాడు. ఈ నెల 20న గడ్డిమందు తాగడంతో కుటుంబ సభ్యులు తొర్రూరు దవాఖానకు తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ వంశీ గురువారం మృతి చెందాడని, అతడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వంశీ (ఫైల్)

రంగాపురంలో కార్మికుడు..

కేసముద్రం: ప్రమాదవశాత్తు జారి కిందపడిన కార్మికుడు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన భద్రు నూతనంగా ఇంటిని నిర్మిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన దొంతరబోయిన రమేశ్ (45) ఈనెల 22న కట్టెలపై నిలబడి పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. ఖమ్మంలోని దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ముతుడికి భార్య మల్లికాంబ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహంతో రమేశ్ బంధువులు భద్రు ఇంటి ఎదుట ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ సంఘటనా స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి శాంతింపజేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

కురవి, మే 23: అనారోగ్యానికి తోడు అప్పుల బాధతో మనస్థాపానికి గురై ఓ వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రాజోలు గ్రామంలో గురువారం జరిగింది. ఎస్సై గోపి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాగితపు విశ్వకర్మ చారి(55) డిష్ నడుపుతున్నాడు. ఇటీవల అనారోగ్యం, అప్పులు కావడంతో జీవితంపై విరక్తి చెంది గ్రామపంచాయతీకి చెందిన బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య విజయ మాదురి ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విశ్వకర్మచారి(ఫైల్)

రైలు నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

డోర్నకల్, మే 23: రైలు నుంచి జారిపడిన గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం రైల్వే స్టేషన్‌లో జరిగింది. జీఆర్‌పీ ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. డోర్నకల్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్-3లో ఆదిలాబాద్-తిరుపతి వెళ్లే కృష్ణా ఎక్స్‌ప్రెస రైలు నుంచి దిగబోయి జారిపడిన వ్యక్తి తలపై తీవ్ర గాయాలయ్యాయి. జీఆర్‌పీ పోలీసులు 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ దవాఖాకు తరలించారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు.

'దేశంలో దోపిడీని అంతం చేయడమే లక్ష్యం'

దంతాలపల్లి, మే 23: భారతదేశంలో దోపిడీని అంతం చేయడమే సీపీఐ (ఎంఎల్) లక్ష్యమని, అందుకు పీడిత ప్రజలందరూ మద్దతు తెలుపాలని, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కేంద్ర కమ